జై శ్రీమన్నారాయణ!

పరమహంస పరివ్రాజకాచార్యులు
శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామనుజ చిన్న జీయర్ స్వామి వారు
ఆదేశించిన "గీతాజ్యోతి" లోని 48 శ్లోకాలు మనందరికీ సుపరిచితమే.

శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు గారు (6-2-1910 టు 9 --11 -1985)
రచించన "తెలుగు గీతలు" (1970 లో ప్రచురించిన) నుంచి "తేటగీతి"
పద్యాలు. ఆ శ్లోకాలతో పాటు, శ్రీ స్వామి వారి అనుగ్రహం తో ప్రచురిస్తున్నాం.

శ్రీమాన్ శ్రీరంగాచార్యులు గారు, (కానుమోలు) ఆంధ్రా యూనివర్సిటీ,
1980 లో యోగా కోర్సు మొదలు పెట్టారు. మరియు సంగీత, సాహిత్యాలలో
నిష్ణాతులు. 'నయాగురుకుల్' అనే సంస్థ స్థాపించి, విద్యాదానము, మరియు
అనేక సాంఘిక సేవా కార్యక్రమాలు చేసేవారు. వీరు శ్రీమాన్ రామకృష్ణ,
(వికాసతరంగిణి, మాసాబ్ టేంక్) గారికి పితృవర్యులు.

---

దుష్టుని అభిమానం దుఃఖాలకి మూలకారణం దృతరాష్ట్ర ఉవాచ:

1.1(1)
ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాండవాశ్చైవ కిమ కుర్వత సంజయ!

పూజ్యమగు కురుస్థలిలోన పోరుసల్ప
ఉభయపక్షాలు కూడిరి యుత్సహించి
పాండవేయులు మావారు పట్టు విడక
చేసినది యేది సంజయ చెప్పుమయ్య!

---

మనో దౌర్బల్యమే మనిషి పతనానికి మూలమ్ - దానిని మట్టు పెట్టాలి

2.3(2)
క్లైబ్యం మాస్మగమః పార్థ! నైతత్ త్వయ్యుప పద్యతే
క్షుద్రం హృదయ దౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప

పిరికివాడ వీ వనుచు నే నెరుగనైతి

ధైర్యశాలి కీ నిస్పృహ తగదు తగదు
హృదయ దౌర్బల్య మును నీవు వదలవయ్యా
లెమ్ము కయ్యము జేయగా రమ్ము పార్ధ!

సహన మే ధీరుడిని అజేయుణ్ణి చేస్తుంది.

2.15(3)
యం హి న వ్యధయంత్యేతే పురుషం పురుషర్షభ
సమధుఃఖ సుఖం ధీరం సోమృత త్వాయ కల్పతే

హర్షశోకాల నేర్పుతో నదిమి పట్టి
కష్టసుఖముల, మనసున కట్టుగట్టు
శక్తిగల ధీరచిత్తుండు చావులేక
నమర వాసంబు జేయంగ నర్హుడగును.

దీపం చిన్నదైనా, చీకటికది మందే-వెలిగించు

2.40(4)
నేహాభిక్రమనాశోస్తి ప్రత్యవాయో న విద్యతే
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్

వ్యర్ధ మవబోదు నీకృషి పార్ధయెపుడు,
ఎట్టి దుష్ఫలితమ్ములు నెదురు రావు
కొంచె మబ్బిన ఫలితము మించియుండు
మరణభీతి తొలగి నీవు మసలగలవు.

సమర్ధుడి సహాయం- సదా సుఖకరం

2.61(5)
తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః
వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా

పిషయవాంఛల నన్నిటి పిడచిపుచ్చి
ఆసనంబున గూర్చిండి యాశ్రయించి
పరమపురుషుని మదిలోన పదిలపఱచ
సిశ్చలంబగు చిత్తంబు సిరతిసిలచు.

స్పర్ధతో సాధించలేనిది సహకారంతో సాధించగలం

3.11(6)
దేవాన్ భావయ తానేన తే దేవా భావయంతు వః
పరస్పరం భావయంతః శ్రేయః పర మవాప్స్యథ

దేవతలు సీవు మెప్పింప తిరిగి వారు
మేలుచేతురు సీకిల మెప్పువడసి
యజ్ఞ ముభయ తారక మగు నవనిలోన
పిశ్వశాంతిని జేగూర్చు పినుమపార్థ.

బాధ్యతలను పిస్మరించడం భగవంతునికైనా నేరమే!

3.23(7)
యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రియః
మమ వర్త్మాను వర్తంతి మనుష్యాః పార్థ! సర్వశః

అలసి సొలసి కర్మను నేన యంటకున్న
జనులు చేయరు కర్మల జగతి లోన
కంచెయే చేను మేయంగ కాపులేల?
దేవుడే దయ్యమైనచో దిక్కుగలదె!

వృత్తిధర్మాన్ని భగవదారాధనగా పాలించు.

3.35(8)
శ్రేయాన్ స్వధర్మో పిగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్
స్వధర్మే సిధనం శ్రేయః పరధర్మో భయావహః

నీచమేయైన నీవిధి నీవుచేయ,
స్వీయధర్మాచరణ నీకుశ్రేయమగును
మరణమే మేలుదానిలో మరవవద్దు
పరుల ధర్మముజేయుట పాడిగాదు
గొప్పదేయైన నదినీకు తప్పెయగును
పరుల విధులనుజేయ నపాయముండు.

సర్వం శ్రీకృష్ణార్పణమస్తు.
29వ సెప్టెంబర్ 2005